20 నుంచి ఓపెన్ స్కూల్, ఇంటర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఓపెన్ స్కూల్, ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని డీఈవో వాసంతి తెలిపారు. పదో తరగతి పరీక్షల కోసం హనుమకొండ, ఒక్కో పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియెట్ పరీక్షల కోసం హనుమకొండ, పరకాలలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఒకరోజు ముందుగానే సంబంధిత పరీక్షా కేంద్రానికి వెళ్లి నిర్ధారించుకోవాలని కోరారు. మొత్తం పదో తరగతి విద్యార్థులు 1,797, ఇంటర్మీడియెట్ 4,866 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

కేయూ ఖ్యాతిని పెంచాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : ఓరుగల్లుకు మణిహారంగా పేరుపొందిన కేయూ ఖ్యాతిని మరింత పెంచాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో కేయూ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలన్నారు. యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలేజీ ప్రిన్సిపాల్ మాధవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రజల పార్టీ

- రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

వరంగల్ : ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్ధం రాజు, సీనియర్ నాయకుడు మసూద్

వరంగల్, ఏప్రిల్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారని, బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల పార్టీ అని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పోచంపల్లిని కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్ధం రాజు, సీనియర్ నాయకుడు మసూద్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల రజతోత్సవ సభను కార్పొరేటర్లు ప్రతిష్టాత్మకంగా తీసుకొని జన సమీకరణ చేయాలని సూచించారు. సభను విజయవంతం చేసేందుకు కీలకంగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ మనందరిదని, మనమంతా ఒక కుటుంబమని అన్నారు. కష్టకాలంలో పార్టీని కాపాడుతున్న అందరికీ రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలన్నారు.

కాజీపేటలో కార్యకర్తల ర్యాలీ..

కాజీపేట : ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ సంకు నర్సింగరావు, రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్ అన్నారు. పట్టణంలోని డీజిల్ కాలనీ చౌరస్తాలో పార్టీ జెండాను గురువారం వారు ఆవిష్కరించారు. అనంతరం మహా సభను విజయవంతం చేయాలని ప్రచార రథంతో డీజిల్ కాలనీ చౌరస్తా నుంచి బాపూజీ నగర్, జూబ్లీ మార్కెట్, కాజీపేట కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ ప్రాంతమంతా జై కేసీఆర్, జై జై కేటీఆర్, జై దాస్యం నినాదాలతో మార్మోగింది. బీఆర్ఎస్ నాయకులు శిరుమల్ల దశరథం, సుంచు కృష్ణ, గబ్బెట శ్రీనివాస్, కాటాపురం రాజు, పాలుడుగుల శివకుమార్, తేలు సారంగపాణి, దువ్వ కనుకరాజు, బెదరికోట రంజిత్, బొల్లికొండ యాదగిరి, మర్యాల కృష్ణ, సోని, అఫ్జల్, హుస్సేన్, సుంచు అశోక్, సయ్యద్ సర్వర్, మహమూద్, మైలారం శంకర్, బరిగెల వినయ్, బండి రాంచందర్, పడిదల శేఖర్, పప్పుల గోవర్ధన్, బొల్లె కుమార్, కొంతం మల్లేశ్, నరేశ్, మంద శ్రీనివాస్, రాబర్ట్ పూర్ణిమా, పోతుల సాంబయ్య, శ్రీకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ..

హసన్‌పర్తి : బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట వద్ద వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ 1, 66వ డివిజన్ల అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, పావుశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, రఘు, చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజు, శ్రవణ్, సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

హసన్‌పర్తి : వాల్‌పోస్టర్ల ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాజీపేట : డీజిల్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్, శ్రేణులు

తెలంగాణ కోసం కొట్లాడింది బీఆర్ఎస్సే..

- పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్
- రజతోత్సవ మహాసభకు తరలిరావాలని 5వ డివిజన్‌లో ప్రచారం

రజతోత్సవ సభకు రావాలని ఇంటింటా తిరుగుతూ ఆహ్వానిస్తున్న దాస్యం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 5వ డివిజన్ దాసరివాడలో బుధవారం రాత్రి కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మొదట పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు బొల్లిపల్లి పున్నంచందర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 14 ఏళ్ల పాటు ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించామన్నారు. తెలంగాణను దేశంలో నంబర్ వన్‌గా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పండుగ సాగర్, నాయకులు రమేశ్, రాజు, రమేశ్‌నాయక్, రాము, ప్రభాకర్, కృష్ణ, భార్గవ్, సమ్మయ్య, సోమేశ్వర్, అరవింద్, లత, రవళి, మౌనిక, శ్రీలత, రమ, సాయి, సతీశ్‌రెడ్డి, విశాల్, రవి, వికాస్, వినయ్, కిరణ్, ప్రణయ్, వెంకటయ్య పాల్గొన్నారు.

20న ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో 20న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్-7 చదరంగం ఎంపిక పోటీలు నక్కలగుట్టలోని ఎస్ఎంఆర్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2018, ఆ తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. బాలుర నుంచి నలుగురు, బాలికల నుంచి నలుగురు మేలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9059522986లో సంప్రదించాలని కోరారు.

మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూలే, అంబేద్కర్ యాదిలో 'మహిళల హక్కుల పరిరక్షణ యాత్ర' గురువారం వెయ్యి స్తంభాల గుడికి చేరుకుంది. అనంతరం ఆలయం నుంచి హనుమకొండ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. ఐద్వా జిల్లా నాయకురాళ్లు రామతార, శ్వేత, రాధిక, రాణి, అనిత, రాధ, పుష్ప, సీఐటీయూ జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి, రజిత పాల్గొన్నారు.

కేయూలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : ప్రతి విజయం మనల్ని ప్రోత్సహించాలి, ఓటమి మనకు కొత్త పంథా చూపిస్తుందని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో గురువారం క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ అధ్యక్షతన 'కల్చరల్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమం నిర్వహించారు. సినీగేయ రచయత, గాయకుడు మిట్టపల్లి సురేందర్ తన పాటలతో ఆడియన్స్‌ను ఉర్రూతలూగించారు. ఇండియన్ కబడ్డీ టీం పూర్వ హెడ్ కోచ్ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. చదువుకు, టాలెంట్‌కు సంబంధం లేదన్నారు. పాలకమండలి సభ్యులు సురేశ్‌లాల్, సుదర్శన్, రమ, సుకుమారి, నవీన్, చిర్రా రాజు, అనితారెడ్డి, పుల్లూరి సుధాకర్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : రెగ్యులరైజ్ చేయాలని వారం రోజుల నుంచి వివిధ యూనివర్సిటీల్లో పోరాటాలు చేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీగా తీవ్రంగా ఖండించింది. గురువారం కేయూలోని మొదటి గేటు వద్ద జరిగిన నిరసనలో జేఏసీ నాయకుడు శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, డీఎస్‌యూ రాష్ట్ర నాయకులు గణేశ్, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు సాధు రాజేశ్, సతీశ్, కనకయ్య, ఆర్డీ ప్రసాద్, సత్య, గడ్డం కృష్ణ, సత్యనారాయణ బ్రహ్మం పాల్గొన్నారు.

నిట్ ఎన్‌సీసీ క్యాడెట్లకు సర్టిఫికెట్ల ప్రదానం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : నిట్ ఎన్‌సీసీ విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం క్యాంపస్ ప్రాంగణంలో నిర్వహించారు. బీటెక్ 2వ సంవత్సరం విద్యార్థులు 17 మందికి ఎన్‌సీసీ-బీ-సర్టిఫికెట్, ఆరుగురు బీటెక్ 3వ సంవత్సరం విద్యార్థులు ఎన్‌సిసి సీ-సర్టిఫికెట్ పొందారు. 1(టీ)సీటీఆర్ ఎన్‌సీసీ వరంగల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్, ఇన్‌చార్జి లెఫ్టినెంట్ కర్నల్ విజయ్‌కుమార్, జూనియర్ కమాండింగ్ ఆఫీసర్ రాహుల్ సర్టిఫికెట్లు అందజేశారు.

పేదల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం

కాజీపేట, ఎప్రిల్ 17 : దేశానికి స్వరాజ్యం రాకముందే భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిందని, అప్పటి నుంచే నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతున్నదని జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్ అన్నారు. కాజీపేట పట్టణంలోని వైఎస్సార్ నగర్‌లో పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దినదినం పెంచుతున్న నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలు బతుకలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అనంతరం 9 మందితో వైఎస్సార్ నగర కమిటీని నియమించారు. శాఖ కార్యదర్శిగా పూర్ణచందర్, సహాయ కార్యదర్శిగా జానపట్ల మంజుల, కోశాధికారిగా యాకయ్య, మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, సహాయ కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి

కాజీపేట, ఏప్రిల్ 17 : అన్ని అర్హతలు ఉన్న కాజీపేటను వెంటనే రైల్వే డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు చుక్కయ్య డిమాండ్ చేశారు. కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఎదుట గురువారం పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ప్రజా సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ బాబ్‌సింగ్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాంపూర్‌లోని డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంచాలన్నారు. నాయకులు మల్లేశం, రమేశ్, ఉపేందర్, సారంగపాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో చెక్కుల పంపిణీ

నయీంనగర్, ఏప్రిల్ 17 : పశ్చిమ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 86మంది లబ్ధిదారులకు రూ.28,43,500 విలువై సీఎం రిలీఫ్ ఫండ్, 96మందికి రూ.96,11,136 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్వీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

విద్యార్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న కాలేజీ చైర్మన్ తిరుమల్‌రావు

హసన్‌పర్తి, ఏప్రిల్ 17 : భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్‌లో ఫార్మసీ చదువుతున్న 34 మంది విద్యార్థులు మెడ్‌ప్లస్‌లో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు గురువారం తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో ఆర్ అండ్ డీ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్ నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెడికల్ కోడింగ్, ఫార్మా కో విజిలెన్స్, క్లినికల్ డేటా మేనేజ్ వంటి కోర్సుల్లో శిక్షణ కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో ఎంవోయూ చేసుకున్నట్లు చెప్పారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన శ్రీ కొలిపాక శ్రీనివాస్, తండ్రి: కొలిపాక రాములు ఈ దిగువ చూపబడిన షెడ్యూలు దాఖలు గల ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా రిజిస్టర్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జి.పి.ఎ. దస్తావేజు నెం. 5209/2012, తేది: 31-05-2012, అమ్మినవారు: జిట్టి అంజలి, భర్త: ఆత్మారాం. కొన్నవారు: దిగువ సదన్ కుమార్, తండ్రి: కనకయ్య దస్తావేజు పోయినవని తెలిపినారు. కావున, ఇట్టి లావాదేవీలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా ఈ దిగువ అడ్రస్‌కు తెలియజేయగలరు. లేనియెడల, ఎటువంటి అభ్యంతరాలు లేవని విశ్వసించబడును. **ఆస్తి షెడ్యూలు:** వరంగల్ జిల్లా, హన్మకొండ రెవెన్యూ మండలం, హన్మకొండ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 209/B లోని ప్లాట్ నెం. 20, దీని విస్తీర్ణం 200-00 చ.గజాలు (or) 167-00 చ.మీటర్లు. **ఇందులకు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 19, **పడమర:** ప్లాట్ నెం. 21, **ఉత్తరం:** ప్లాట్ నెం. 11 & 12, **దక్షిణం:** 33 ఫీట్ల రోడ్.

Sd/- B.B. PRASAD,
B.A., LL.B., Advocate
1-7-840/206, Lahari Bhasrathi Apartments, Hunter Road, Opp: Warangal Public School, Hanumakonda, **Cell: 9849558583.**

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD
F.A S.R. No. 5456 OF 2025
IN
CC NO. 56 OF 2023

BETWEEN:
1. M/s. HDFC Standard Life Insurance Co. Ltd., and anr. ...Appellant/opposite party No. 3
VS
1. Smt. Paidipala Aruna, And Anr. ...Respondents/Complainant/Opposite party No. 1/Opposite party No. 2

NOTICE AS PER DIRECTION OF THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT HYDERABAD.

Notice issued by Ms/HDFC Life Insurance Company Limited, "that an appeal was filed before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission at Hyderabad against the order Dated 11-08-2023 in CC No. 56 of 2022 passed by the Hon'ble District Consumer Disputes Redressal Commission at Warangal, vide FA No. 5456 of 2024". Notice is hereby given as per the direction of the Hon'ble State Commission, to Smt. Paidipala Aruna, W/o. Late Paidipala Shekar, Age: 43 years, Occ: Household, R/o. H.No. 5-11-691, Vidyaranyapuri, KUC 1st Gate, Hanamkonda, Telangana (Respondent No. 1) to appear before the Hon'ble Telangana State Commission Disputes Redressal Commission at Hyderabad on 29-04-2025 at 10.30 a.m. either in person or through your counsel, or else the matter will be decided in your absence.

TP RAVI SHANKAR (Advocates),
1-9-277/35/2, Lalitha Nagar,
Adikmet, Hyderabad-500 044,
Ph.No. 9866890546,
e-mail: tpravishanker@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

CHANGE OF FATHER NAME

★I, **FAZEELATH FATHIMA D/o KHALID** (Old Name) H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal Dist-506002, Telangana State. Have Changed my Father name from KHALID to **ALI MOHAMMED KHALID** (New Name) for all Purposes.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వెంకటమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బండా ప్రకాశ్

మర్రిని పరామర్శించిన మండలి డిప్యూటీ చైర్మన్

హనుమకొండ, ఏప్రిల్ 17 : కుడా మాజీ చైర్మన్ మర్రి యాద రెడ్డి తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించగా మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ గురువారం వారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా వెలిశాల గ్రామానికి వెళ్లి పరామర్శించారు. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హసన్‌పర్తి మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీరాం శ్యాం పాల్గొన్నారు.

దాడి కేసులో ఒకరి అరెస్ట్

కమలాపూర్, ఏప్రిల్ 17 : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన పంజా దుర్గరాజును అరెస్ట్ చేసినట్లు సీఐ హరికృష్ణ గురువారం తెలిపారు. గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడి కేసుల్లో పెద్దమ్మల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నేడు డయల్ యువర్ వరంగల్ - 1 డీఎం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17 : ఆర్టీసీ వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ అర్పిత తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్ల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు 99592 26047 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 26మందికి జరిమానా

సుబేదారి/ధర్మసాగర్, ఏప్రిల్ 17 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 24మంది పట్టుబడినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన వారికి రూ.22,400 జరిమానా విధించినట్లు చెప్పారు. అలాగే మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న రామంచ చందు, జనగాని శ్రీధర్‌ను కోర్టులో హాజరుపర్చగా వీరికి జడ్జి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు కోర్టు కానిస్టేబుల్ అశోక్ పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ధర్మసాగర్ సీఐ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు.

నేడు హనుమకొండకు హైకోర్టు చీఫ్ జస్టిస్

వరంగల్ లీగల్, ఏప్రిల్ 17 : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ స్థానిక జిల్లా సేవాధికార సంస్థతో కలిసి ప్రయోగాత్మకంగా చేపట్టిన కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వలంటీర్ల శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నారు. హనుమకొండలోని డీసీసీ బ్యాంక్ సమావేశ మందిరంలో జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజాయ్‌పాల్, రాష్ట్ర న్యాయ సేవాధికార సభ్య కార్యదర్శి, న్యాయమూర్తి పంచాక్షరి పాల్గొననున్నారు.

యూజ్‌లెస్ ఫెలో.. ఏం మాట్లాడుతున్నావ్?

- సీఐకి చెప్పకో అంటూ బాధితులకు హెడ్ కానిస్టేబుల్ బెదిరింపులు

నయీంనగర్, ఏప్రిల్ 17 : కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఓ హెడ్‌కానిస్టేబుల్ యూజ్‌లెస్ ఫెలో, రాస్కెల్ అంటూ బెదిరించినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ స్టేషన్‌లో ఆయనదే పెత్తనం సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రింగ్‌రోడ్డు సమీపంలో ఉండే ఓ గ్రామానికి చెందిన బాధితులు కేయూ పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేయగా, సదరు సీఐ క్రైం హెడ్ కానిస్టేబుల్‌కు అప్పగించాడు. అయితే రెండు రోజుల నుంచి పిటిషన్ ఇచ్చిన వారినే స్టేషన్ చుట్టూ ఉదయం, సాయంత్రం తిప్పడంతో గురువారం హెడ్‌కానిస్టేబుల్‌కు బాధితులు ఫోన్ చేయగా, వాడు ఇంటికాడ ఉంటలేడు.. నన్ను ఏం చెయ్యమంటవ్.. నేను వరంగల్‌లో ఉన్నా.. అనడంతో బాధితులు సార్ ఆ వ్యక్తి షాప్‌లోనే ఉన్నాడు.. మీరు కావాలని సీఐ సార్‌కు లేడని తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నాడు. దీంతో కోపోద్రిక్తుడైన హెడ్ ఆయన నా దోస్త్ నాకు బామ్మర్ది అవుతాడు.. నా ఆఫీసర్‌కు వాడిని అప్పగించాను.. ఎమైనా ఉంటే సీఐని అడుగు అంటూ సమాధానం ఇవ్వడంతో కంగుతిన్న బాధితుడు ఎంది సార్ గిట్ల మాట్లాడుతున్నారు.. అనడంతో హెడ్ ఎం మాట్లాడుతున్నావ్, యూజ్‌లెస్ ఫెలో, తమాషా చేస్తున్నావ్.. అక్కడికి వచ్చానంటే చీరేస్తా అంటూ బెదిరించడంతో బాధితులు 'నమస్తే తెలంగాణ'ను ఆశ్రయించారు.

పై అధికారికి ల్యాండ్ సెటిల్‌మెంట్లు ట్రాన్స్‌ఫర్..

స్టేషన్‌కు వచ్చే భూ బాధితులతో ఆ హెడ్ పై అధికారి వద్దకు పోండి.. సమస్యకు పరిష్కారం తొందరగా దొరుకుతుంది అంటూ సెటిల్‌మెంట్ల బ్యాచ్‌లను పంపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ పై అధికారి అండతోనే స్టేషన్ సీఐ మాట కూడా లెక్కచేస్తలేడని సమాచారం.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మసాగర్/వేలేరు/హసన్‌పర్తి/కమలాపూర్/నడికూడ, ఏప్రిల్ 17 : ధర్మసాగర్, వేలేరు మండల కేంద్రాలలోని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షం వచ్చే సూచనలు ఉన్న నేపథ్యంలో అందుబాటులో టార్పాలిన్ కవర్లు ఉంచాలన్నారు. బస్తాకు 41కేజీలు మాత్రమే తూకం వేయాలని అధికారులు, కేంద్రాల నిర్వాహకులను సూచించారు. రైతులు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించొద్దన్నారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కొమి, డీఆర్డీవో మేన శ్రీనివాస్, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీప్రసన్న, ఏవోలు రాజేశ్, కవిత పాల్గొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. మణికంఠ గ్రామైక్య ఐకేపీ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని జయగిరిలో, ఎల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. డీపీఎం ప్రకాశ్, ఏపీఎం ప్రభాకర్, సీసీ సదానందం, ప్యాక్స్ చైర్మన్ ఉదయ్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, నోడల్ అధికారి సత్